పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# వస్తు సేవల పన్ను జీఎస్టీ రెవెన్యూ వసూళ్ల మరింత ప్రగతి సాధించాలి

- రాష్ట్ర జీఎస్టీ రెవెన్యూ వసూళ్లు వేగవంతం చేయాలి
- జిల్లాలో అన్ని వ్యాపార సంస్థలను జీఎస్టీ పరిధిలోకి తేవాలి
- జీఎస్టీ సమన్వయ కమిటీ అధికారుల సమావేశంలో కలెక్టర్ విజయ క్రిష్ణన్





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, అనకాపల్లి, జూన్ 30 :**కొన్ని వ్యాపార సంస్థలు తమ కార్యకలాపాలు వస్తు సేవల పన్ను (జీఎస్టీ) చట్టం కింద నమోదు చేసుకోవాల్సి ఉన్నప్పటికీ అందుకు భిన్నంగా పను వలయానికి వ్యతిరేకంగా ఉన్నాయని వారిని వస్తూ పన్నుల జీఎస్టీ పరిధిలోకి తీసుకు రావాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ స్పష్టం చేసారు. ఇటీవల రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ చీఫ్ కమిషనర్ ఎ. బాబు సూచనల మేరకు వస్తూ సేవల పన్ను (జీఎస్టీ ) రెవెన్యూ వసూళ్ల మరింత ప్రగతి సాధించాలనే ఉద్దేశంతో సోమ వారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మంది రంలో ఉమ్మడి విశాఖపట్నం జిల్లాల వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ వై కిరణ్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాటడుతూ రాష్ట్ర వస్తూ సేవల పన్ను (జీఎస్టీ ) రెవెన్యూ వసూళ్ల మరింత ప్రగతి సాధించాలనే ఉద్దేశంతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. రాష్ట్ర జీఎస్టీ రెవెన్యూ వసూళ్ల మరింత ప్రగతి సాధించాలని సమన్వయ కమిటీ సమావేశంలో స్పష్టంచేసారు. ఈ మేరకు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. జీఎస్టీ పరిధి వలయానికి వెలుపల ఉన్న వారిని పన్నుల పరిధిలోకి తీసుకురావడానికి వీలుగా జిల్లా పరిశ్రమల శాఖకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు, అటువంటి వర్తకులు సమా చారాన్ని వాణిజ్య పన్నుల శాఖకు తక్షణమే పంపించాలని కలెక్టర్ ఆదేశించారు, పాతబకా యిదారులను తక్షణమే గుర్తించాలని, జిల్లాలో వస్తూ సేవల పన్ను వసూళ్లను వేగవంతం చే యాలని, బకాయిదారుల ఆస్తులను గుర్తించ డంలో జీఎస్టీ అధికారులకు పూర్తి సహాయ సహకారాలు అందిచలాని సంబంధిత అధికా రులకు, లీడ్ బ్యాంక్ తో పాటు ఇతర బ్యాంకు అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.జీఎస్టీ అధి కారుల నుంచి జారీ చేసే నోటీసుల్లో బకాయిదా రులకు సంబంధించి ఖాతా వివరాలు, వారి ఖాతాలను స్తంబింపజే యడం తదితర అంశాల ఆవశ్యకతను సమన్వయకమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ అధికారులకు వివరించారు. స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖల అధికారులకు బకాయిదారులకు సంబం ధించి ఆస్తుల వివరాలు, బిల్డర్లకు సంబంధించి కొత్త రిజిస్ట్రేషన్ వివరాలను జీఎస్టీ అధికారుల కు అందించాలని కలెక్టర్ స్పష్టంచేసారు. మైనిం గ్ అక్రమ రవాణాను నిరోధించే చర్యల్లో భాగం గా మైనింగ్ అధికారులు, రవాణా శాఖా అధికా రులు వాణిజ్య పన్నుల శాఖతో సమన్వయం చేసుకొని పనిచేయాలని కలెక్టర్ స్పష్టంచేసారు. స్థానికంగా వస్తు వినియోగం, సేవల వినియోగా నికి అవసరమైన చర్యలు చేపడుతున్నామని, ఈమేరకు ఇంజినీరింగ్ విభాగాలు కాంట్రాక్టర్లను స్థానికంగా లభించే డీజిల్ ఇతర నిర్మాణ సామా గ్రి వాడకాన్ని ప్రోత్సహించాలని ఆదేశించారు. జీఎస్టీ చట్టపరిధిలోకి వచ్చే కాంట్రాక్ట్ సేవలు, ఇతర పన్నులు చెల్లించదగిన సేవలకు సంబం ధించి మూలంలోనే పన్నులు వసూలు చేసేందు కు చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డీ.డీ.ఓ లను జిల్లా కలెక్టర్ ఆదేశిస్తూ ఆమేరకు పంచా యతీరాజ్, రూరల్ డెవలప్మెంట్, ఇంజినీరింగ్, ఇరిగేషన్, గృహనిర్మాణ శాఖ తదితర డీడీఓ లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని తెలిపారు. వృత్తి పన్ను వసూల్లకు సంబంధించి పాఠశాల విద్యాశాఖ, ఇంటర్మీడియట్ బోర్డు, టెక్నికల్ ఎడ్యుకేషన్, మున్సిపల్ అధికారులు తదితర శాఖల అధికారులకు ఆదేశాలు ఇస్తూ వాణిజ్య పన్నుల శాఖకు ఎప్పటికప్పుడు అవసరమైన సమాచారాన్ని అందిస్తూ వృత్తిప న్ను వసూళ్ళు, పెంపుదలలో భాగస్వామ్యం కావాలని కలెక్టర్ స్పష్టంచేసారు. ఈ అంశాలకు సంబంధించి పన్ను వసూళ్లలో మరింత ప్రగతి, పురోగతి సాధించేందుకు ప్రతి నెలా జిల్లా కలెక్టర్ అధ్య క్షతన జరిగే జిల్లా అధికారుల సమీక్షా సమావే bbbbbbbb శంలో మొదటి ప్రాధా న్యత అంశంగా పన్ను వసూళ్లకు సంబంధించి సమీక్షిస్తానని కలెక్టర్ జిల్లా అధికారులకు స్పష్టంచేసారు.

ఈ సమావేశంలో ఉమ్మడి విశాఖ జిల్లాల వాణి జ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ వై. కిరణ్ కుమార్, ఉప కమిషనర్ అపర్ణ, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి వి.సుదీర, జిల్లా స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్ అధికారి మన్మధరావు, జిల్లా భూ గర్భ గనులు శాఖ అధికారి ఎం. శ్రీనివాస్, జిల్లా పర్యాటక శాఖ అధికారి కె మనోరమ, జిల్లా పౌర సరఫరాల అధికారి కె వి ఎల్ ఎన్ మూర్తి, లీడ్ బ్యాంకు మేనేజర్ కె సత్యన్నారాయణ, ఎంపీడీ ఓలు, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారు లు, తదితరులు పాల్గొన్నారు

# ఇంజనీరింగ్ పనులు వేగవంతం చేయండి



జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూన్ 30**:రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం.ఎస్. దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ విసీ హాల్లో గిరిజన సంక్షేమ శాఖ, రహదారులు మరియు భవనాల శాఖ ఇంజనీరింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణాలను జూలై 15వ తేదీలోపు పూర్తిచేసి భవనాలను అప్పగించాలన్నారు.తేది లోపల పూర్తి చేయని కాంట్రాక్టర్లపై చర్యలు తప్పవని హెచ్చరించారు.అంగన్వాడీ భవనాలు, ఆర్టికల్ 275 కింద మంజూరైన పనులు, పిఎం-జన్మన్ పథకం, సిసిడిపి పనుల పురోగతిపై సమీక్ష చేపట్టారు. కోయ్యూరు మండలంలోని మూలపేట పంచాయతీ పరిధిలో బచ్చింత వయా పాలమామిడి రహదారి పనులు వేగంగా పూర్తి చేయాలని తెలిపారు.ఇప్పటికే రూ.2.50 కోట్లు బిల్లులు చెల్లించామని, మిగిలిన పనులను తక్షణమే పూర్తి చేయాలన్నారు.బిటుమిన్ రోడ్లకు సంబంధించి, బిటి పనులు ప్రారంభించిన తరువాతనే మిగిలిన బిల్లులు చెల్లించాలని స్పష్టంచేశారు. ఐటిడిఏ పిఒలకు ఈ మేరకు సూచనలు ఇచ్చారు. గోకులం షెడ్డులు నిర్మాణం, పశువుల గుర్తింపు, డైరీ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలన్నారు.స్త్రీ నిధి ద్వారా ఆసక్తి గల మహిళలకు పశువులు మంజూరు చేస్తామని చెప్పారు.రూ.60 లక్షల వ్యయంతో నిర్మించిన మల్టీపర్పస్ భవనాలు వినియోగంలోకి తీసుకురావాలని, నిర్మాణ దశలో ఉన్న వాటిని ఆగస్టు నెలాఖరు నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. బర్త్ వెయిటింగ్ హాల్స్, హాట్ బజార్ల పనులపై సమీక్ష నిర్వహించారు.అంగన్వాడీ భవనాలకు నిధుల కొరత లేదని స్పష్టం చేసిన కలెక్టర్, వాటిని త్వరగా పూర్తి చేసి అప్పగించాలని అన్నారు. 2021 లో మంజూరైన పనులు ఇప్పటివరకు పూర్తి చేయని ఇంజనీరింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 2023-24 సంవత్సరానికి సంబంధించిన పనులను పూర్తి చేయని అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ పాడేరు ఐటిడిఏ ఇంచార్జి పిఒ డాక్టర్.ఎం.జె. అభిషేక్ గౌడ్, రంపచోడవరం పిఒ కె. సింహచలం, అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్, గిరిజన సంక్షేమ శాఖ ఇఇ కె. వేణుగోపాల్, రోడ్లు భవనాలు శాఖ ఇఇ బాల సుందరబాబు, పశుసంవర్ధక శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అరిలోవలో అప్రకటిత పవర్ కట్




**ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు**

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూన్ 30:** ఆరిలోవ సబ్ స్టేషన్ పరిధిలో ఆప్రకటిత పవర్ కట్ తో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు.అధికారులు స్పందించి నాణ్యమైన విద్యుత్ అందించాలనీ ప్రజలు కోరుతున్నారు.

# 11 వ వార్డులో అనధికార బహుళ అంతస్తు భవన నిర్మాణం

**ఇంటి పట్టాలు అధికారులు జారీ చేసినవి కాదు**

**ఇరుకు సందులో బహుళ అంతస్తు నిర్మాణానికి అనుమతులు ఎలా ఇస్తారు !**






**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూన్ 30:** జీవీఎంసీ జోన్ 2 పరిది 11వ వార్డు పార్వతీ నగర్ లో సుమారు 150 చదరపు గజాల స్థలంలో మూడుఅంతస్తుల భవన నిర్మాణం చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ఈ నిర్మాణంపై ప్రభుత్వ అధికారులు గానీ సచివాల సిబ్బంది గాని పర్యవేక్షించకపోవడం విమర్శలకు దారితీస్తున్నాయి ఇదిలా ఉండగా ఆ భవనానికి ఆనుకుని ఉన్న రహదారి ఐదు అడుగుల మించి ఉండకపోవడం ఇరుకు రహదారి ఉన్న ఈ ప్రాంతంలో బహులంతా నిర్మాణానికి అనుమతులు ఎలా ఇచ్చారని దానికి అనుకొని ఉన్న ప్రధాన గెడ్డ తరచూ కోతకు గురయ్యేవి ఇలా ఉండగా ఈ ప్రాంతంలో 150 పైబడి చదరపు గజాలు స్థలానికి సంబంధించి న పత్రాలు నకిలీ సంతకాలతో నకిలీ పట్టాల సృష్టించారన్న అభియోగాలు ఉన్న సమయంలో అధికారులు వీటిపై దృష్టి పెట్టకపోవడం అధికారుల తీరు కానవస్తుంది. ఆ ఇంటి పై వస్తున్న పలు ఆరోపణలపై సమగ్ర విచారణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.ఈ నిర్మాణం పై వస్తున్న ఆరోపణలు పట్టని పట్టణ ప్రణాళిక విభాగం బిల్డింగ్ అండర్ గ్రౌండ్ నిర్మాణం జరుగుతున్న చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు ప్రధానంగా ఈ నిర్మాణానికి సంబంధించిన పూర్తి డాక్యుమెంట్లు నకిలీవని అలాగే రోడ్డు విస్తరణ జరిగే ప్రాంతంలో ఈ నిర్మాణం కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మించడం అధికారుల తీరును ప్రజలు తప్పుపడుతున్నారు.

పార్వతి నగర్ లో గల డోర్ నెంబర్ 13-718/1. 13-718/2 ఇంటి నెంబర్లతో పట్టాలు రెండు రెవెన్యూ అధికారులు జారీ చేసిన కాదని నకిలీ పట్టాలని అధికారులు సంతకాలు ఎవరో సృష్టించినవే ఆరిలో ప్రాంత ంలో ఎక్కడ 2000 సంవత్సరం తర్వాత పట్టాలు మంజూరు కాలేదని ఆయా పట్టాలు 2002 మే నెలలో రెవెన్యూ అధికారులు జారీ చేసినట్లు ఉన్నాయని ఈ నిర్మాణం జరుగుతున్న విషయం తమ దృష్టికి రాలేదని వీఆర్వో సత్యం దొర స్పష్టం చేశారు.

ఇప్పటికైనా పట్టణ ప్రణాళిక విభాగం రెవెన్యూ అధికారులు ఈ నిర్మాణం పై పూర్తి విచారణ చేపట్టి పట్టాలను పరిశీలించి నకిలీ పట్టాలను సృష్టించిన వారిపై చట్టరీత్యా చర్యలు చేపట్టాలని ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు.

**శిథిల భవనంలో విద్య,షెడ్‌లో భయం-**

# మంగళపాలెం పాఠశాలలో విద్యార్థుల దురదృష్టం





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూన్ 30:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దేవరపల్లి పంచాయతీ మంగళపాలెం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ( టిడబ్ల్యూ) దుస్థితి గుండెను కలచివేస్తోంది. వర్షాలు కురుస్తే పాఠశాల స్థలమే సరైన ఆశ్రయంగా మారడం లేదు. తడిసిపోతున్న పిల్లలు, ఎప్పుడెప్పుడు పైకప్పు పడుతుందోననే భయం, షెడ్‌లో గాలికి వణికిపోతున్న పరిస్థితి చూస్తే కళ్ళలో నీళ్లు కురవక మానదు. పాఠశాల భవనం పూర్తిగా శిథిలమై ఉండటంతో, తాత్కాలికంగా ఒక చిన్న టిన్ షెడ్ ఏర్పాటు చేశారు. కానీ ఆ షెడ్ కూడా గాలికి ఎగిరిపోయేలా ఉంది.ఈ షెడ్‌లో చదువుతున్న పిల్లలు ఎప్పటికప్పుడు జాగ్రత్తగా ఉండాల్సిన పరిస్థితి. తుపానుల సమయంలో పిల్లలను పాఠశాలకు పంపించడమే తల్లిదండ్రులకు భయంగా మారింది.వర్షాల సమయంలో పరిస్థితి అత్యంత దారుణంగా మారుతోంది. క్లాసుల మధ్య నీరు ప్రవహిస్తుండటం, పైకప్పు నుండి చుక్కలు కురుస్తుండటం, పాఠశాల పరిసరాల్లో విష సర్పాల సంచారం విద్యార్థులను కలవరపెడుతోంది. చిన్నారుల పాఠశాల విద్య అరణ్యరోదనగా మారుతోంది.పలు మార్లు అధికారులను, స్థానిక ప్రజాప్రతినిధులను సంప్రదించినా స్పందన లేదు. అధికారుల నుంచి "చేస్తాం", "చూస్తాం" అనే హామీలే తప్ప, ఎలాంటి నిర్మాణ చర్యలు లేవు. కొత్త భవనం మంజూరైందని ఎన్నిసార్లు విన్నా, నిర్మాణానికి నోచుకోలేదు. విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు ఒకే మాట అంటున్నారు %-% "దయచేసి కొత్త భవనం మంజూరు చేసి వెంటనే నిర్మించాలి. పిల్లల భవిష్యత్తుతో ఆడుకోవద్దు." పాఠశాల భవన నిర్మాణాన్ని విఫలంగా వదిలేయడం, ఆదివాసీ గ్రామాల వైపు అధికారుల నిర్లక్ష్యం పట్ల ప్రజలు తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## గ్రామస్థాయిలో టీడీపీ బలోపేతానికి నాంది

- 16 పంచాయితీల్లో కమిటీలను ఏకగ్రీవంగా ఏర్పాటు చేస్తున్న టీడీపీ
- కార్యకర్తల్లో నూతనోత్సాహం





**గూడెంకొత్తవీది,పెన్ పవర్, జూన్ 30:** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కార్యకలాపాలు మరింత చురుగ్గా కొనసాగుతున్నాయి. పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు,నియోజకవర్గ ఇంచార్జి గిడ్డి ఈశ్వరి పిలుపునకు స్పందనగా, గూడెంకొత్తవీది మండలంలో గ్రామ కమిటీల ఏర్పాటుకు వేగం పెరిగింది.మండల అబ్జార్వర్ తుడుం సుబ్బారావు, నియోజకవర్గ అబ్జార్వర్ గవిరెడ్డి వెంకటరమణ,మండల టీడీపి అధ్యక్షులు ముక్కలి రమేష్ సమక్షంలో ఇప్పటివరకు జీకే వీది,రింతాడ,సంకడా,మొండిగెడ్డ,జర్రిల,వంచుల వంటి పంచాయితీల్లో గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు.ఈ విధంగా గ్రామస్థాయిలో పార్టీని మద్దతు పెంచే దిశగా గూడెంకొత్తవీది మండలం ముందుకు సాగుతోంది.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యురాలు పసుపులేటి నాగమణి, సర్పంచ్ సిరిబాల బుజ్జిబాబు, క్లస్టర్ ఇంచార్జీలు గంటా నళినికృష్ణ, వాడేలు పాండురాజు, మాజీ సర్పంచ్ పసుపులేటి రామకృష్ణ, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి కొర్రా బాలరాం తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేసి, రాబోయే ఎన్నికల్లో గెలుపు ధ్రువపరచాలనే లక్ష్యంతో గూడెంకొత్తవీది మండలం ఆదర్శంగా నిలుస్తోందని నాయకులు అభిప్రాయపడ్డారు.

## గూడెం కొత్త వీధిలో పంచాయతీ కార్యదర్శుల యూనియన్ ఏర్పాటు

- ఏకగ్రీవంగా కార్యవర్గం ఎంపిక



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూన్ 30:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండల కేంద్రంలో సోమవారం జరిగిన ప్రత్యేక సమావేశంలో మండలానికి చెందిన అన్ని పంచాయితీల కార్యదర్శులు పాల్గొని పంచాయతీ కార్యదర్శుల యూనియన్‌ను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా యూనియన్‌కి అధ్యక్షుడిగా వంతల పరశురాముడు, ఉపాధ్యక్షుడిగా కిట్లంగి బాలకృష్ణ మరియు కర్రీ నాగ సత్యనారాయణ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శిగా ఎం. జ్యోతిరాణి, సంయుక్త కార్యదర్శిగా కె. పూర్ణచంద్రరావు, కోశాధికారిగా ఉప్పాడ అరుణ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. కార్యవర్గ సభ్యులుగా సిహెచ్. రాజ్యలక్ష్మి,వై. శ్రీను, ఎల్. శివ, ఎస్. స్వామి నాయుడు, ఎం. శ్రీదేవి, ఆర్.వి.ఎస్. లక్ష్మి, జి. శివాజీ, ఎ. వీర కృష్ణ, ఎం. రామకోటి, జి. మంగరాజు లు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పంచాయతీ కార్యదర్శుల సమస్యల పరిష్కారానికి సంఘటితంగా కృషి చేస్తామని, యూనియన్ వేదికగా ప్రభుత్వంతో చర్చలు జరిపి తమ హక్కులను సాధించేందుకు పాటుపడతామని తెలిపారు.

## ఆర్వి నగర్ లో సచివాలయం సేవలు పునరుద్ధరించాలి

- ఎంపీడీవోకు వినతి పత్రం అందించిన నాయకులు



గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూన్ 30: అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం జీకే వీధి పంచాయతీకి చెందిన సచివాలయం-2ను యధావిధిగా ఆర్వి నగర్ లో కొనసాగించాలని గ్రామానికి చెందిన వార్డు సభ్యులు వైసిపి నాయకులు అరికట్ల ఆంజనేయులు(అంజి)గ్రామ పెద్ద నాయుడు, వైసిపి నాయకులు రాజారావు, పేసా కమిటీ ఉపాధ్యక్షులు నీలకంఠం సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు కలసి వినతి పత్రం సమర్పించారు. మా గ్రామంలో సచివాలయ భవన సముదాయం పూర్తి కాకపోవటంతో తాత్కాలికంగా ఏపీఎఫ్ డి సి క్వార్టర్స్ లో ఏర్పాటు చేశారని, అనంతరం క్వార్టర్స్ రిపేరు నిమిత్తం అక్కడ ఖాళీ చేసి సచివాలయాన్ని జీకే విధి తరలించారని, అయితే ప్రస్తుతం ఏపీఎఫ్ డీసీ క్వార్టర్స్ రిపేర్ వర్కులు పూర్తయ్యాయి కనుక మరల సచివాలయాన్ని ఆర్వి నగర్ లో పునరుద్ధరించాలని వినతి పత్రంలో కోరారు.

# యువతకు మద్దతుగా గళం విప్పితే తప్పుడు కేసులు పెట్టి ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేశారు కె.కె రాజు



**విశాఖ ఉత్తరం, పెన్ పవర్, జూన్ 30 :**యువత పోరు జూన్ 23 వ తేదీన జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలుపై పోలీసు వారు తప్పు డు కేసులు పెట్టి ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేశారు. మహారాణిపేట పోలీసు వారు పోలీసు స్టేషన్ కి రావాలని నోటీసు ఇచ్చారు.దానిలో భాగంగా నోటీసులు అందుకున్నవారు విశాఖప ట్నం జిల్లా పార్టీ అధ్యక్షులు కె.కె రాజు మరియు మాజీ శాసన సభ్యులు తైనాల విజయ కుమార్, చింతలపూడి వెంకట రామయ్య , యువజన విభాగం జిల్లా అధ్యక్షులు ఉరుకూటి చందు, యువజన విభాగం ప్రధాన కార్యదర్శి దొడ్డి కిరణ్, యువజన విభాగం జోనల్ అధ్యక్షులు అంబటి శైలేష్, మాజీ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు, జిల్లా అనుబంధ విభాగ అధ్యక్షులు శివ రామ కృష్ణ తో కలిసి పోలీసు స్టేషన్ కి వెళ్లి అధికారులను కలిసి పత్రాలు సమర్పించి వివరణ ఇవ్వడం జరిగింది.మీడియా వారితో కె.కె రాజు మాట్లాడుతూ..2024 ఎన్నికల్లో కూటమి గా ఏర్పడినటువంటి టీడీపీ ,బిజెపి, జనసేన పార్టీలు ఎన్నికల హామీల్లో ప్రధానంగా యువత కు సంబంధించి ఎన్నికల మేనిఫెస్టోలో ని ప్రధాన అంశాలైన ఫీజు రీయింబర్స్మెంట్, వసతి దీవెన,నిరుద్యోగ భృతికి సంబంధించి ఈ రాష్ట్రంలో ఉన్న విద్యార్థులు ,నిరుద్యోగ యువ కులను కూటమి ప్రభుత్వం మోసగించిన తీరుకు నిరసనగా మాపార్టీ అధ్యక్షులు వై.య స్. జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు జూన్ 23వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఉన్న కలెక్టర్ ఆఫీసుల్లో "యువత పోరు" పేరు తో నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. పెద్ద ఎత్తున యువత పాల్గొని వారి యొక్క ఆవేదనను, ఆక్రందనను వారికి జరిగిన అన్యాయంపై ఆరోజు గళమెత్తడం జరిగింది.ఈ కార్యక్రమంలో యువతకు మద్దతుగా మా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్త లు ఆ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడం తో కూటమి ప్రభుత్వం తప్పుడు కేసులు బనాయించిందని అన్నారు

ఈ కార్యక్రమంలో డిప్యూటీ కటామురి సతీష్ , పార్టీ కార్యాలయం లో పర్యవేక్షకులు రవి రెడ్డి, ఉరుకూటి అప్పారావు, ఫ్లోర్ లీడర్ బానాల శ్రీనివాసరావు, కార్పొరేట్లు పి.వి. సురేష్, జిల్లా అనుబంధ విభాగ అధ్యక్షులు సేనాపతి అప్పా రావు , రాయపురెడ్డి అనిల్ కుమార్, పార్టీ నాయుకులు కృష్ణ , రవి , పరిదేశి , నీలి రవి , కిరణ్ రాజు , రవి తేజ , ముప్వల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ ఆహ్వానపు క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఉమ్మడి కూటమి నాయకులు.





**పరవాడ(పెన్ పవర్) జూన్ 30:** రియా ఫౌండేషన్ పరవాడ జర్నలిస్ట్ స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో విశాఖ ఫార్మాసిటీ క్రీడామైదానంలో ఒక్కరోజు ఆహ్వానపు జర్నలిస్టు క్రికెట్ పోటీలు సోమవారం ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. రియా ఫౌండేషన్ ఐదో వార్షికోత్సవం, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు సోదరుడు పంచకర్ల ప్రసాద్, రియా ఫౌండేషన్ చైర్మన్ డా" ఎండి రాజు, ఏపీయూడబ్ల్యూజే పరవాడ ప్రెస్ క్లబ్ సెక్రటరీ కోమటి శివాజీ తదితరుల జన్మదిన%శీ% పురస్కరించుకొని నిర్వహిస్తున్న ఈ క్రికెట్ పోటీలను కూటమి నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. మాజీ జడ్పిటిసి సభ్యులు పైలా జగన్నాథ రవు, జనసేన పార్టీ ఉమ్మడి విశాఖ రూరల్ జిల్లా కార్యదర్శి బుగుడి రామ గోవిందరావు, మండల జనసేన పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీను కాసులు, పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు, పంచకర్ల ప్రసాద్ కుమారుడు మణికంఠ, పెద్ద చెరువు ఆయకట్టు సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసురావు, తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొని క్రికెట్ పోటీలు ప్రారంభించారు. ప్రారంభం అనంతరం కొద్దిసేపు క్రీడాకారులతో క్రికెట్ ఆడారు. విశాఖ వారియర్స్, గాజువాక ఏ, గాజువాక బి, పరవాడ క్రికెట్ టీం తో సహా నాలుగు జట్లు ఈ పోటీల్లో పాల్గొంటున్నారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బండారు రాజు, టిడిపి నాయకులు వసంతరావు, పరవాడ జర్నలిస్ట్ స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు లోకేష్,రియా ఫౌండేషన్ చైర్మన్ డా "ఎండి రాజు, పరవాడ జర్నలిస్ట్ స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, వివిధ టీములకి చెందిన జర్నలిస్టు క్రికెట్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## జి. కోడూరు రాళ్ల క్వారీ రద్దు చేయాలని-బహుజన ఐక్యవేదిక డిమాండ్





**నర్సీపట్నం, పెన్ పవర్ (జూన్ 28) :**మాకవరపాలెం మండలంలోని జి.కోడూరులో 23 దళిత కుటుంబాలకు చెందిన సర్వే నెంబర్.332 లో గల సాగుభూముల పరిసరాల్లో అనుమతించబడిన రాళ్ల క్వారీని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం వద్ద బహుజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో దళిత రైతులు సోమవారం ఉదయం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బహుజన నాయకులు బొట్టా నాగరాజు మాట్లాడుతూ రైతుల సాగుభూములకు అతి సమీపంలో రాళ్లను పేలుస్తుండడం వల్ల రైతులు తీవ్ర భయానికి గురవుతున్నారు. ఎప్పుడు ఎటువంటి ప్రమాదం జరుగుతుందో అనే అనిశ్చితితో జీవనం సాగిస్తున్నారు. ఇది ఆ కుటుంబాల భద్రతకు ప్రమాదకరమని, వ్యవసాయం చేయడానికే భూములు ఉన్నాయని, పేలుళ్లతో నాశనం చేయడానికి కాదాని మండిపడ్డారు. దళితులకు ఈ భూములే జీవనధారం అని, ఈ కొద్ది భూమునే నమ్ముకొని బ్రతుకుతున్నారని ఈ క్వారీ కారణంగా మట్టి, నీటి కాలుష్యంతో పాటు పంటలు కూడా నష్టపోతున్నారని, రైతుల ఆర్థిక, భౌతిక భద్రతలకు ఇది పెద్ద సవాలుగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు రైతుల పక్షాన నిలిచి, వెంటనే ఈ క్వారీని రద్దు చేయాలని, రైతుల హక్కులు కాపాడాలని డిమాండ్ చేశారు. రైతులు మాట్లాడుతూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఈ సమస్యపై ప్రత్యేక చొరవ తీసుకొని రైతుల బాధలను పరిష్కరించాలని రైతులు స్పీకర్ అయ్యన్నను వేడుకొంటున్నామని తెలిపారు. ర్యాలీ అనంతరం ఆర్డీవో కార్యాలయంలో ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక వద్ద తహసీల్దార్ వి. రామారావుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జి.కోడూరు, వెంకటాపురం, సుభద్రయపురం గ్రామాల రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జీవీఎంసీ ఎన్నికలు నిర్వహిస్తారా?

జగన్ మురారి



**విశాఖ దక్షిణం, పెన్ పవర్ , జూన్ 30 :**గతంలో టీడీపీ అధికారంలో ఉండగా విశాఖ పట్నం నగర కార్పొరేషన్ ఎన్నికలు నిర్వహిం చలేదని అధికారుల పాలనే నడిచిందని వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2021 లో కార్పొరేషన్ ఎన్నికలు నిర్వహించారని కాంగ్రెస్ నాయకులు జగన్ మురారి అన్నారు. కార్పొరేష న్ కాల పరిమితి నాలుగు సంవత్సరాలు ముగి సాయని వచ్చే సంవత్సరం 2026 మార్చిలో ఎన్నికలు నిర్వహించాల్సి ఉందని టీడీపీ ప్రభు త్వం నిర్వహిస్తుందో లేదో చెప్పాలని ఆయన డిమాండ్ చేసారు. గతంలో టీడీపీ ప్రభుత్వం విశాఖలో కార్పొరేషన్ ఎన్నికలు నిర్వహించకపో వడంతో కేంద్రం నుండి రావాల్సిన స్థానిక సంస్థ ల నిధులు రాలేదని, టీడీపీ ప్రభుత్వంపై ప్రజల్లో ఎప్పుడు వ్యతిరేకత వచ్చిన అది కప్పి పుచ్చుకో వడానికి ఎన్నికలు నిర్వహించకుండా తప్పించు కుంటుందని ఆయన ఆరోపించారు. కార్పొరేషన్ లో గత నాలుగు సంవత్సరాల వైసీపీ పాలనలో అనేక అవినీతి ఆరోపణలు వినిపించాయని, ఇంకో సంవత్సరం పాలన మిగిలి ఉండగా వైసీపీ నుండి టీడీపీ అధికారం లాకుని అధికారంలోకి వచ్చి నగర అభివృద్ధి పై ఒక ప్రణాళిక నగర మేయర్ పీలా శ్రీనివాస్ ఇప్పటి వరకు విడుదల చేయలేదని జగన్ మురారి అన్నారు. వైసీపీ, టీడీపీ విశాఖను వెనక్కి తీసుకువెళ్తునాయని, జీవీఎంసీ కార్పొరేషన్ లో కాంగ్రెస్ అధికారంలో ఉన్నపుడే నగరంలో అభివృద్ధి జరిగిందని, ఆతరువాత వచ్చిన వైసీపీ, టీడీపీ నగరానికి చేసింది ఏమి లేదని ఆయన ఆరోపించారు.

## మద్దెల చంద్రశేఖర వరప్రసాదరావు పదవి విరమణ సన్మానోత్సవం

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూన్ 30:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం జర్రెల ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల(బాలురు)లో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న మద్దెల చంద్రశేఖర వరప్రసాద రావు యొక్క పదవి విరమణ వీడ్కోలు,సన్మానోత్సవం కార్యక్రమాన్ని స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కుమ్మరి.సింహాచలం మరియు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.గత 29 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో రాణించి ఎంతోమంది విద్యార్థుల జీవితాలలో వెలుగులను నింపి, వ్యాయామ ఉపాధ్యాయుడిగా అధికారుల మన్ననలు పొంది విశేష సేవలు అందించిన చంద్రశేఖర వరప్రసాదరావును గూడెం కొత్తవీధి, చింతపల్లి మండలాల ఉపాధ్యాయులు, శ్రేయోభిలాషులు, ఉపాధ్యాయ సంఘాల నేతలు, బంధుమిత్రులు ఆయన సేవలను కొనియాడుతూ ఘనంగా సన్మానించారు.



# ప్రభుత్వ ఉద్యోగులు నైపుణ్యం, సామర్థ్యం పెంపొందించు కోవాలి.






జాయింట్ కలెక్టర్. మేయర్ అశోక్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం జూన్ 30. :** కర్మ యోగి డిజిటల్ లెర్నింగ్ ప్లాట్ ఫార్మ్ ద్వారా ప్రతి ప్రభుత్వ ఉద్యోగి నైపుణ్యం, సామర్థ్యం పెంచుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ మయూ ర్ అశోక్ అన్నారు. సోమవారం విజయవాడ ఎపిఎస్డి పిఎస్ నుండి జిల్లా అధికారులకు ఆన్ లైన్ ద్వారా %ఆ +శీ% కర్మయోగి పోర్టల్ పై శిక్షణా ఇచ్చారు. ఈ శిక్షణ అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులలో నైపుణ్యం, వృత్తి సామర్థ్యం పెంచుకోవడానికి సాంకేతికలో ప్రతిరోజు వస్తున్న మార్పులకు అనుగుణంగా పనిచేయడానికి హాయ్ గాట్ కర్మయోగి పోర్టల్ ఏర్పాటు చేసిందన్నారు. దీనిలో 10 కోర్సులు ఆన్ లైన్ ప్లాట్ ఫార్మ్ లో ఉంచిందని ప్రభుత్వ సి ఎఫ్ ఎం ఎస్ ఐడి ఉన్న ఉద్యోగులందరూ యాప్ లేదా వెబ్సైట్ ద్వారా నమోదు చేసుకొని రాబోయే వారంలోగా మూ డు కోర్సులు నేర్చుకొని ఆన్ లైన్ సర్టిఫికేట్ పొంది జిల్లాను ముందంజలో ఉంచాలన్నారు. కాల క్రమంగా మిగిలన కోర్సులు పూర్తి చేయాలన్నా రు. జిల్లా అధికారులు అందరు తమ కార్యాల య పరిధిలో ఉద్యోగులందరూ కోర్సులను పూర్తి చేసే విధంగా పర్యవేక్షించాలన్నారు. కోర్సులు పూర్తి ఎలా చేయాలో అన్నది తెలుసుకోవడానికి యు ట్యూబ్ వీడియో అందుబాటులో ఉన్నద న్నారు..

ఈ శిక్షణా కార్యక్రమంలో పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా వరసిద్ధి వినాయక ఆలయం వార్షికోత్సవం





**గాజువాక : పెన్ పవర్, జూన్ 30:**జివియంసో 87వ వార్డు పరిది సిద్ధార్థ నగర్ లో ఉన్న శ్రీ వరసిద్ధి వినాయక వార్షికోత్సవ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి, స్థానిక వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాథం పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమిటీ వారు ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ 87వ వార్డులో ప్రజలకు ఆధ్యాత్మిక భావం పెరిగింది భక్తిశ్రద్ధల తో దేవాలయాలను ఆదారిస్తున్నారని, ఆ భగవంతుని ఆశీస్సులు వారికి ఎల్లవేళలా ఉండాలని ఇంత మంచి కార్యక్రమంలో నన్ను భాగస్వామ్యం చేసిన కమిటీ వారికి ధన్యవాదములు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు సాగి విజయరామరాజు, దాలయ్య, ఏటియన్ మూర్తి , ఆలయ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేత





**గాజువాక :పెన్ పవర్,జూన్ 30:**రత్న వారి వంటిల్లు నుండి సమతా నగర్ వరకు ప్రధాన రహదారి మధ్యలో గాజువాక నియోజవర్గ శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు రాష్ట్ర ప్రభుత్వం పార్కులుగా అభివృద్ధి శ్రీకారం చుట్టింది . అందులో భాగంగా 73వ వార్డ్ సనత్ నగర్ సీనియర్ సిటిజన్స్ , పిల్లలు ఆడుకునేందుకు గ్రౌండ్ లేకపోవడంతో వాకింగ్ కి పిల్లలు ఆడుకునేందుకు ఇబ్బంది పడుతున్నారు హరిణి హాస్పిటల్ దగ్గరలో ఉన్న గోడ దగ్గర కొత్త రహదారి గేట్ ఏర్పాటు చేసుకునేందుకు సహాయ సహకారాలు అందించాలని ఎమ్మెల్యే కి వినతిపత్రం అందజేశారు.ఎమ్మెల్యే వెంటనే స్పందించి స్థానిక అధికారులకు జోనల్ ఆఫీస్ కి ఫార్వర్డ్ చేసి మీరు అడిగిన పని అయ్యేట్టుగా కృషి చేస్తానని అన్నారు.

సమస్య పరిష్కరిస్తానని సానుకూలంగా స్పందించినందుకు స్థానికులు ఎమ్మెల్యకి కృతజ్ఞతలు తెలిపారు ..

## గంజాయి ముద్దాయికి 12 ఏళ్ల జైలుశిక్ష, రూ. 1,20,000జరిమానా...

కొయ్యూరు సీఐ పి. వెంకటరమణ



**కొయ్యూరు, పెన్ పవర్ జూన్ 30:** గంజాయి ముద్దాయికి కోర్టు 12 ఏళ్ల జైలు శిక్ష విధించడంతోపాటు, రూ. 1,20,000ల జరిమానా విధించినట్టు కొయ్యూరు సీఐ పి వెంకటరమణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. కొయ్యూరు పోలీస్ స్టేషన్ పరిధిలో 2017సం. ఫిబ్రవరి 2న 96 కిలోల గంజాయిని కలిగి ఉన్న నిందితుడు దేవర శివ ను అరెస్ట్ చేయడం జరిగిందని, విచారణ అనంతరం ట్రయల్ దశలో నిందితుడు అనకాపల్లి జిల్లా, గొలుగొండ మండలం, రావణా పల్లికి చెందిన ముద్దాయి దేవర శివకు విచారణ అనంతరం 2025 జూన్ 30వ తేదీన గౌరవనీయ న్యాయస్థానం 12 సంవత్సరాల జైలు శిక్ష మరియు రూ.1,20,000లు జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించిందని వివరించారు.ఈ కేసుకు అప్పటి దర్యాప్తు అధికారి, అప్పటి కొయ్యూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్. మల్లికార్జునరావు కాగా, ప్రాసిక్యూషన్ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రసాద్ వాదనలు వినిపించారన్నారు. ఈ సందర్భంగా ప్రస్తుత కొయ్యూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. వి. రమణ, కొయ్యూరు ఎస్ఐ మాట్లాడుతూ %-% ఎవరైనా గంజాయి వ్యాపారంలో పాల్గొంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. యువత గంజాయి వంటి అక్రమ విషయాలకు దూరంగా ఉండాలని సూచించారు. అక్రమ మార్గం వైపు వెళ్తే భవిష్యత్తు నాశనం అవుతుందని, అందుకే జాగ్రత్తగా ఉండాలని హితబోధ చేశారు.

## శ్రీ శిరిడి సాయిబాబా ఆలయం 26వ వార్షికోత్సవ వేడుకలు





**గాజువాక :పెన్ పవర్,జూన్ 30:**బీసీ రోడ్ దయాల్ నగర్ లో కొలువై ఉన్న శిరిడి సాయిబాబా ఆలయం 26వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయ ధర్మకర్తలు తిప్పల నితీష్ , ప్రణీత దంపతుల చేతులు మీదుగా బాబాకి ప్రత్యేక పూజలు. సాయిబాబా హెూమం. మరియు భస్మాభిషేకం. ధర్మకర్తల చేతుల మీదగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గాజువాక మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తి రెడ్డి. డిప్యూటీ మేయర్ దల్లి గోవింద్ రెడ్డి. చేతుల మీదుగా సాయిబాబాకు క్షీరాభిషేకం. మరియు సాయిబాబాహెూమంలో. పాల్గొని బాబాకి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ 26 సంవత్సరాల క్రితం దయాల్ నగర్ లో షిరిడి సాయిబాబా ఆలయం ప్రతిష్ట చెందిందని అంతేకాకుండా కులమతాలకు అతీతంగా పిలిచిన వెంటనే పలికే దైవంగా బాబా అని స్థానికులు అందరూ బాగా కొలుచుకుంటారని ఆయన సన్నిధికి ఎవరు వచ్చినా పరిపూర్ణ శాంతి ఉంటాదని అన్నారు అంతేకాకుండా భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా అని నిత్యం దేవాలయాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటున్న ఆలయ ధర్మకర్తలు తిప్పల నితీష్ , ప్రణీత దంపతులను అభినందించారు అంతేకాకుండా బాబా సన్నిధానంలో భారీ అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమంలో బాబా అనుగ్రహం పొందిన నాయకులు గాజువాక వైఎస్ఆర్సిపి నాయకులు తిప్పల దేవన్ రెడ్డి. 74 వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీ రెడ్డి. 65 వ వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు. తిప్పల అప్పలస్వామి. తిప్పల రమణారెడ్డి. ఆలయ కమిటీ ఎన్.వి నాయుడు. అప్పలనాయుడు రామారావు నారాయణరావు కోటీశ్వరరావు కృష్ణారెడ్డి జగదీష్ భారీ సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జోనల్ కమిషనర్ పబ్లిక్ గ్రీవెన్స్ కి 9 ఫిర్యాదులు





**వేపగుంట, పెన్ పవర్, జూన్ 30 :** జీవీఎంసీ, జోన్ 8, (పబ్లిక్ గ్రీవెన్స్) ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 9 ఫిర్యాదులు వచ్చాయి. జోనల్ కమిషనర్ కె హేమావతి ఆదేశాలు మేరకు గ్రీవెన్స్ ఫిర్యాదులు నిర్ణీత సమయంలో నివేదికను అందించాలని అధికారులకు సూచించారు. నేటి ఫిర్యాదుల్లో ప్రధానంగా టౌన్ ప్లానింగ్ విభాగానికి 4, ఈఈకి 1, వాటర్ సప్లై ఏఈకి 1, ఏ ఎమ్ హెచ్ ఓకి 1, యు జి డి కి 2 వచ్చాయి. ఫిర్యాదులను సంబంధిత అధికారులు దృష్టికి తీసుకువెళ్లి, పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సమస్యలపై సానుకూలంగా స్పందించి, సత్వర న్యాయం అందించేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీలో వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్ కి బాధితుల నుంచి విశేష స్పందన

- వినతులు సత్వరమే పరిష్కరించాలివి ఎం ఆర్ డి ఎ చైర్ పర్సన్ ఎం వి ప్రణవ్ గోపాల్



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, జూన్ 30 :**వి ఎం ఆర్ డి ఎ ప్రజాదర్బార్ కి వచ్చే వినతులు ఎక్కువగా భూ సంబంధితమైనవి వస్తున్నాయ ని, వీటి పరిష్కార విషయంలో నిశిత పరిశీలన అవసరమని, న్యాయబద్ధంగా ఉన్నవాటిని వెంటనే పరిష్కరించాలని వి ఎం ఆర్ డి ఎ చైర్ పర్సన్ ఎం వి ప్రణవ్ గోపాల్, మెట్రోపాలిటిన్ కమిషనర్ విశ్వనాధన్, లు అధికారులను ఆదే శించారు. సోమవారం ఉదయం వి.ఎం.ఆర్. డి. ఎ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కి బాధితుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ ప్రజా దర్బార్ లో వి ఎం ఆర్ డి ఎ చైర్ పర్స న్ ఎం వి ప్రణవ్ గోపాల్, కమిషనర్ విశ్వనా థన్ లు పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీక రించారు. వారిద్దరూ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన వినతులు సాధ్యమైనంత వరకు వెంటనే పరిష్కరించే దిశగా పని చేయాలని సూచించారు. ఒకసారి వినతి ఇచ్చిన వారు పదే పదే కార్యాలయం చుట్టూ తిరగకూడదని, బాధి తులకు సత్వర న్యాయం చేయాలని సూచిం చారు . వినతుల పరిష్కారంలో అలసత్వం వ హిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు.భూసేకరణకి చెందిన ఫిర్యాదులను లోతుగా పరిశీలించి పారదర్శకంగా పరిష్కరిం చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. న్యాయ పరమైన వాటిని మినహా మిగిలిన ఫిర్యాదులు, వినతులు గడువులోగా పరిష్కరిం చాలని ఆదేశించారు. బాధితుల సమస్యలు స్వయంగా విని ఆయా అంశాలపై సంబంధిత అధికారులకి పలు సూచనలు చేశారు.సోమ వారం ప్రజా దర్బార్ కి మొత్తం ఫిర్యాదులు- 11 వచ్చాయి. వీటిలో ప్లానింగ్ -5 , ఎస్టేట్ - 3, సాంకేతిక విభాగం - 2, ఇతర విభాగం - 1 చొప్పున ఫిర్యాదులు అందాయి.

ఈ ప్రజాదర్బార్ లో జాయింట్ కమిషనర్ కె రమేశ్ గారు,ఎస్టేట్ అధికారి దయానిధి , ప్రధాన గణాంక అధికారి హరి ప్రసాద్, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ప్రతివారం అదే ఫిర్యాదులు పునరావృతం కాకుండా చర్యలు

- ఆయా సమస్యలను నిర్ణీత సమయం లో పరి ష్కరించాలి
- జివిఎంసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో 130 వినతులు
- నగర మేయర్ పీలా శ్రీనివాసరావు



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 30 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"కు 130 వినతులు వచ్చాయని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని పాత సమావేశ మందిరం లో కమీషనరు కేతన్ గార్గ్ తో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న"ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 130 అర్జీలు/ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా 1వ జోన్ కు 02, 2వ జోన్ కు 22, 3వ జోన్ కు 25, 4వ జోన్ కు 13, 5వ జోన్ కు 12, 6వ జోనుకు 11, 8వ జోన్ కు 14, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 31 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ %ఆ% అకౌంట్సు విభాగము నకు 03, రెవెన్యూ విభాగమునకు 15, ప్రజారో గ్య విభాగమునకు 08, పట్టణ ప్రణాళిక విభాగ మునకు 60, ఇంజినీరింగు విభాగమునకు 33, మొక్కల విభాగమునకు 02, యుసిడి విభాగ మునకు 09 కలిపి మొత్తంగా 130 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఈ ఫిర్యాదులకు సంబం ధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ ఫిర్యాదులను ప్రతి రోజు పరిశీలిస్తూ, నిర్ణీత సమయంలో పరిష్కరించాలని, వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యా చరణ అదే రోజు చేపట్టాలని, ప్రతివారం అదే ఫిర్యాదులు తిరిగి ప్రజలు సమర్పించకుండా ఆయా సమస్యలను నిర్ణీత సమయం లో పరి ష్కరించాలని జివిఎంసి అధికారులను, జోనల్ కమీషనర్లను కమిషనర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి నరేష్ కుమార్, సిటీ ప్లానరు మీనాకు మారి, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి. వాసుదేవ రెడ్డి, ఫైనాన్సర్ అడ్వైజర్ మల్లికాంబ, డీసీఆర్ ఎస్. శ్రీనివాసరావు, పర్యవేక్షక ఇంజనీర్లు పి.వి.వి. సత్యనారాయణ రాజు, కె.వి.ఎన్ రవి, సంపత్ కుమార్, కె .శ్రీనివాసరావు, కృష్ణారావు, కార్యనిర్వాహక ఇంజినీరు రత్నాకరరెడ్డి, డి డి హెచ్ ఎం. దామోదర రావు, యు సి డి - ప్రాజెక్ట్ ఆఫీసర్ డి. లక్ష్మి, డిపిఓ లు ఎమ్.వి.డి ఫణి రామ్, ఎల్ సురేష్, సివిఓ డాక్టర్ ఎన్. కిషోర్, డీసీపీ హరిదాస్, ఏసీపీ లు తిరుపతి రావు, రామక్రిష్ణ, రామలింగేశ్వర రెడ్డి, వెంకటేశ్వ రరావు, శాస్త్రి, స్పోర్ట్స్ డైరెక్టర్ అప్పలరాజు, బయాలజిస్ట్ సాంబమూర్తి, ఆర్ఎఫ్ఓ హనుమం తరావు తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతగా సుదీర్ఘకాలం ఉద్యోగ విధులు నిర్వ హించి నేడు ఉద్యోగ విరమణ

● జీవీఎంసీలో 77 మంది ఉద్యోగుల పదవీ విరమణ







**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 30** :మహా విశాఖపట్నం నగర పాలక సంస్థలో ఎంతో బాధ్యతగా సుదీర్ఘకాలం ఉద్యోగ విధులు నిర్వ హించి నేడు ఉద్యోగ విరమణ పొందుతున్న ప్రతి ఒక్కరి శేష జీవితం ఆనందదాయకంగా ఉండాలని కోరుకున్నట్లు జీవీఎంసీ అదనపు కమిషనర్ డి . వి.రమణమూర్తి పేర్కొన్నారు. సోమవారం ఆయన మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ లో వివిధ హోదాలలో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందుతున్న జీవీఎంసీ మున్సిపల్ కమిషనర్ గ్రేడ్ -1 ఎం వి డి ఫణిరామ్ తో పాటు ఇతర ఉద్యోగులను జీవీఎంసీ అదనపు కమిషనర్ ఎస్.ఎస్. వర్మ, ప్రాజెక్ట్ డైరెక్టర్ (యు సి డి) పిఎమ్.సత్యవేణి, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి. నరేష్ కుమార్ లతో కలిసి సన్మానించారు. అదనపు కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి తన ఉద్యోగ కాలంలో తన కుటుంబము కంటే అధిక కాలాన్ని సంస్థ కొరకు పని చేశారని పేర్కొన్నారు. నేడు ఉద్యోగ విరమణ పొందుతున్న 64 మంది పర్మినెంట్ ఉద్యోగుల తో పాటు 13 మంది పొరు గు సేవల సిబ్బంది తో కలిపి మొత్తం 77 మంది ఉద్యోగ విరమణ పొందారని, వారందరి శేష జీవితాలు ఆనందదాయకంగా ఉండాలని కోరు కున్నట్లు తెలిపారు. అలాగే నేడు మున్సిపల్ కమిషనర్ గ్రేడ్ – 1 గా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందుతున్న ఎం.వి.డి. ఫణి రామ్ జీవీఎంసీలో జూనియర్ అసిస్టెంట్ గా చేరి అంచలంచెలుగా ఎదుగుతూ రాష్ట్రంలో పలా స ,కాశీబుగ్గ, విజయనగరం, బొబ్బిలి లలో మున్సిపల్ కమిషనర్ గా రాజమండ్రి ,తిరుపతి లలో అదనపు కమిషనర్ హోదాలో విధులు నిర్వహించారని తెలిపారు. ఆయన ఉద్యోగ కాలంలో ఏ కమిషనర్ వచ్చినా ఒక్క రోజులోనే ఆయన అభిమానాన్ని పొందుతారని తెలిపారు. పదవీ విరమణ అనంతరం ఆయన ఆయురా రోగ్యాలతో జీవించాలని, అలాగే సమాజ సేవ కొరకు ఏదో ఒక పని కల్పించుకోవాలని సూచిం చారు. తదుపరి ఎం.వి.డి.ఫణిరామ్ ను సహ ఉద్యోగులందరూ వారి అనుభవాలను ఈ సందర్భంగా పంచుకున్నారు.అనంతరం జీవీ ఎంసీ అదనపు కమిషనర్ చేతుల మీదగా పద వి విరమణ పొందుతున్న ఉద్యోగులకు సంబం ధించిన ప్రావిడెంట్ ఫండ్ సుమారు రూ.7.23 కోట్లను అందించి పూలమాలలతో సత్కరించి జ్ఞాపికలను అందించి అభినందించారు.

ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్లు కనకమ హాలక్ష్మి, శివప్రసాద్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పద్మజ, జెమ్స్ ప్రతినిధులు అప్పలనాయుడు డిపిఓలు, ఏపీడీలు, పర్యవేక్షకులు,ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల వేదికలో 25 ఫిర్యాదులు స్వీకరణ

సత్వర పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు ఎస్పీ ఆదేశాలు





**అనకాపల్లి, పెన్ పవర్, జూన్ 30 :** జిల్లా పోలీసు కార్యాలయంలో ఈరోజు నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల వేదికలో మొత్తం 25 ఫిర్యాదులు స్వీకరించబడ్డాయి. వీటిలో ఆస్తి తగాదాలు, కుటుంబ సమస్యలు, మోసాల సంబంధిత ఫిర్యాదులు ప్రధానంగా ఉన్నాయి. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఈ వేదికలో పాల్గొని ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, ప్రతి ఒక్కరితో ప్రత్యక్షంగా చర్చించారు. ప్రతి ఫిర్యాదును శ్రద్ధగా పరిశీలించిన ఎస్పీ, సంబంధిత పోలీస్ అధికారులకు వెంటనే విచారణ చేపట్టి చట్టపరమైన పరిష్కారం అందించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు తక్షణ న్యాయం అందించడం పోలీసులు యొక్క ప్రధాన బాధ్యత. ప్రతి ఫిర్యాదును న్యాయబద్ధంగా పరిష్కరించేందుకు జిల్లా పోలీసులు కట్టుబడి ఉన్నారని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు, ఎస్ఐ డి.వెంకన్న, ఇతర పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# గంజాయి కేసులో నిందితుడికి 14 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

● రూ.లక్షల 40వేలు జరిమానా ఒకటోవ అదనపు జిల్లా కోర్టు

**అనకాపల్లి, పెన్ పవర్, జూన్ 30 :** గంజాయి కేసులో నిందితుడు నెల్ల తేజమూర్తికి 14 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.లక్షల 40వేలు జరిమానా విధిస్తూ విశాఖపట్నం మెట్రోపాలిటన్ మరియు ఒకటవ అదనపు జిల్లా కోర్టు తీర్పు వెలువరించినట్లు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. జరిమానా చెల్లించకపోతే మరో 6 నెలల సాధారణ జైలు శిక్ష విధించబడుతుంది. ముద్దాయి నెల్ల తేజమూర్తి,

2019 ఫిబ్రవరి 3న మధ్యాహ్నం 2:30 గంటలకు యలమంచిలి టౌన్ పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు ఎస్సై జి.నారాయణరావు సారథ్యంలో పోలీసులు ఎన్ హెచ్ -16 వద్ద బిపిసిఎల్ పెట్రోల్ బంక్ సమీపంలో వాహన తనిఖీ నిర్వహించారు. ఈ సమయంలో తుని నుండి అనకాపల్లి వైపు వస్తున్న ఐచర్ వ్యాన్ ఏపి 31 టీడబ్ల్యూ 7888ను ఆపి, తనిఖీ చేసిన సమయంలో వాహనంలో ఐదు తెల్ల మూటల్లో 200 కిలోల గంజాయి ఉన్నట్లు గుర్తించి, కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపారు. దర్యాప్తును పూర్తి చేసిన తరువాత, అప్పటి సీఐ వి.నారాయణరావు అభియోగపత్రాన్ని న్యాయస్థానంలో దాఖలు చేశారు. ఈ కేసుకు ఫిర్యాదుదారు కేకేవి విజయనాథ్ సీఐ, యలమంచిలి టౌన్ పోలీస్ స్టేషన్. కేసు విచారణ అనంతరం, న్యాయమూర్తి ఎం.వెంకటరమణ 14 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.లక్షల 40వేలు జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు.



జరిమానా చెల్లించకపోతే మరో 6 నెలల సాధారణ జైలు శిక్ష విధించనున్నట్లు తెలిపారు. ఈ కేసులో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జిఎస్ఎన్వి ప్రసాదరావు సమర్థవంతంగా వాదనలు వినిపించగా, కోర్టు మానిటరింగ్ సెల్, దర్యాప్తు బృందం సమన్వయంతో న్యాయస్థానంలో సాక్షులను సమయానికి హాజరుచేయడం ద్వారా నిందితుడికి శిక్ష పడేలా చేసిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# విశిష్ట సేవలందించిన అధికారులకు ఘన సన్మానం







ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

**అనకాపల్లి, పెన్ పవర్, జూన్ 30 :** పోలీసు శాఖలో విశిష్ట సేవలందించిన అధికారులకు విశిష్ట సేవలందించిన అధికారులకు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆధ్వర్యంలో వీడ్కోలు సభ ఘనంగా నిర్వహించారు. అనకాపల్లి జిల్లా పోలీసు శాఖలో సుదీర్ఘకాలంగా సేవలందించి పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ గారు ముఖ్య అతిథిగా హాజరై, పదవీ విరమణ పొందిన అధికారులను శాలువా కప్పి, జ్ఞాపికలు అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా ఎలమంచిలి రూరల్ అదనపు ఎస్సై ననేపల్లి సత్యనారాయణ, సిసిఎస్ ఎస్సై నట్టి సత్యనారాయణ, అనకాపల్లి ట్రాఫిక్ అదనపు ఎస్సై షేక్ రషీద్, పి.సి.ఆర్ ఎస్సై షేక్ మదీనా వల్లి, డి.సి.ఆర్.బి ఏఎస్సై జి.అర్జున రావు, పరవాడ ఏఎస్సై బి.ఎర్రు నాయుడు, జిల్లా కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ బి.వరలక్ష్మి లకు ఘన సన్మానం అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ పోలీసు ఉద్యోగం ఒత్తిడితో కూడుకున్నదైనా, సమాజ రక్షణ కోసం మీరు చూపిన నిబద్ధత, సమర్థత, సేవా భావం ప్రశంసనీయమన్నారు. మీరు సుమారు 35 సంవత్సరాలలగా అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాలలో వివిధ హోదాల్లో విధులు నిర్వర్తిస్తూ పోలీసు శాఖకు విశిష్ట సేవలందించారని గుర్తుచేశారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించిన ఎస్పీ మీకు ఏదైనా సహాయం అవసరమైతే, జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహనరావు, ఏ.ఓ ఏ.రామ్ కుమార్, ఇన్స్పెక్టర్లు ఎస్.లక్ష్మణమూర్తి, బెండి వెంకటరావు, ఎస్.బాల సూర్యరావు, టి.లక్ష్మి, కె.అప్పలనాయుడు, బి.రామకృష్ణ, ఎస్సైలు బి.సురేష్ బాబు, పి.రమేష్, పి.కామేశ్వరరావు, ఎస్.శేషగిరి రావు ఇతర అధికారులు, సిబ్బంది, పదవీ విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు అధ్యక్షతన శిక్షణ తరగతులు






**గోపాలపట్నం, పెన్ పవర్, జూన్ 30 :** విశాఖ పశ్చిమ నియోజకవర్గం, గోపాలపట్నం నందు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు అధ్యక్షతన సుపరిపాలన తొలిఅడుగు శిక్షణ తరగతులు కార్యక్రమన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సుపరిపాలన తొలిఅడుగు శిక్షణ తరగతులు కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో రాష్టం నాశనం చేశారని, ఈ కూటమి పాలనలో ప్రతి వ్యవస్థను మనం ఈరోజు నిలబెట్టాం దీన్ని ఇంటింటికి తీసుకెళ్లాలని ఈరోజు ఈ కార్యక్రమం పెట్టమన్నారు. వన్ ఇయర్ లోనే కూటమి ప్రభుత్వంలో అనేక పథకాలును ప్రజలకు అందించిందని ప్రజలందరూ అటెన్షన్ పే చేసే విధంగా సభ్య సమాజం కూడా ఆలోచన చేసే విధంగా వైసీపీ వాళ్ళు రౌడీల్ల రప్ప రప్ప అని నరికేస్తా అనేటువంటి పదాలు సమర్థించే స్థాయిలో వైసీపీ రాష్ట్ర అధినాయకత్వం ఉందంటే ఎంత ఫ్రస్టేషన్ లో ఉన్నారో మీరందరూ ఆలోచించుకోండి. ఎప్పుడైనా ఇలాంటి పదాలు మన రాష్ట్రంలో చూసామా ఎక్కడైనా రాష్ట్రంలో ఒక కారు కింద ఒక మనిషి పడిపోతే, వెళ్ళిపోతే దాన్ని కూడా ఒక నిర్లక్ష్యంగా వారి కార్యకర్త చనిపోయిరు. అధికారంలో ఉన్నప్పుడు డైరెక్ట్ గా ఒక దళితుని చంపేసి డోర్ డెలివరీ చేసారు. కూటమి ప్రభుత్వంలో హామీ నెరవేర్చులా పెన్షన్ 4000 చేసి ప్రతినెలా ఒకటవ తారికు ఉదయం పెన్షన్లు అందించడం జరిగిందని, ప్రజలు చెప్పాలని, ఏ హామీ అమలు చేయకుండా ప్రజావేదిక కూల్చి ఒక ప్రయాణం చేసినటువంటి ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వ మని, ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజు నుంచి కూడా ఏదైతే ల్యాండ్ ఆక్ట్ వుందో రద్దు చేయడం జరిగిందని,

ప్రజలు ఎంతో ఆశతో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేశారని, మనం ఇంత ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ప్రజలకు పథకాలను అమలు చేస్తూ పెట్టుబడులు లి

ద్వారా సంపద సృష్టించుకుంటున్నాము. సుపరిపాలన తొలిఅడుగు ఒక సంవత్సరంలో అందించిన పథకాలు ప్రజలకు తెలపాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలికులు రంగనాయకులు, టీడీపీ యువనేత మౌర్య సింహ, టీడీపీ కార్పొరేటర్లు దాడి వెంకట రమేష్, బొమ్మిడీ రమణ, గల్లా చిన్న, శరగడం రాజశేఖర్, టీడీపీ నాయకులు బొల్లి లక్ష్మణరావు, మొదలగున్న నియోజకవర్గ జిల్లా నాయకులు వార్డ్ నాయకులు, మహిళా నాయకులు, బూత్ ఇంచార్జ్ లు పాల్గున్నారు.



# అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం







**సింహాచలం, పెన్ పవర్, జూన్ 30 :** ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

# గెమ్మెల బారు చెరువుల బంద బంగారు బుడ్డి మండల పీసా కమిటీ అధ్యక్షులు సందర్శన.



పెన్ పవర్:జి.మాడుగుల.మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా జూన్ (30) జి.మాడుగుల మండలం సోలభం పంచాయతీ. గెమ్మెలి బారు,చెరువు బంధ, బంగారు బుడ్డి గ్రామంలో మండల పెసా ఫోరమ్ అధ్యక్షులు లకే రామకృష్ణ సందర్శించడం అయినది,

గెమ్మెలిబారు గ్రామం లో జి. పి. ఎస్ స్కూల్ ఉన్నప్పుడు రెండు సంవత్సరాలనుండి పర్మినెంట్ టీచర్ లేక విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారు అని మాట్లాడారు.

సుమారు ముప్పై మంది పిల్లలు ఉన్నారు అని గత సంవత్సరం కుయ్ వాలంటరీ నియమించారు, ఇప్పుడున్న పరిస్థితుల్లో కుయ్ వాలంటరీ లేక పిల్లలు ఖాళీగానే తిరుగుతున్నారని గ్రామస్తులు తెలియజేసారు, ప్రభుత్వ అధికారులకి తెలిసి కూడ ఈ స్కూల్ టీచర్ బదిలీ పై ట్రాస్ఫర్ అయిన తర్వాత కూడా పర్మినెంట్ టీచర్ని నియమించలేకపోయారని చాలా స్కూల్ లో టీచర్స్ లేక గిరిజన పిల్లలు విద్యకు దూరం అవుతున్నారని పెసా మండల ఫోరమ్ తెలియజేస్తున్నామన్నారు. అలాగే

గానుగు రోలు నుండి చెరువు బంధ వరకు సుమారు రెండు కిలో మీటర్ పైబడి దూరం ఉంటుందని ఈ గ్రామాలకు తారు రోడ్డు మంజూరు చేయాలని గ్రామస్తులు ప్రభుత్వం వేడుకుంటున్నారని తెలిపారు, గెమ్మెలి బారు నుండి బంగారు బుడ్డి వరకు రింగు రోడ్డు మంజూరు చెయ్యాలి అని ఈ రెండు గ్రామాలు ప్రజలు కోరుకుంటున్నామన్నారు, జి. మాడుగుల మండల పెసా ఫోరమ్ అధ్యక్షులు లకే రామకృష్ణ కు అర్జీలు సమర్పించారు, ఈ సమస్యలను ప్రభుత్వ దృష్టిలో తెలియ పరిచి న్యాయం జరిగేలా కృషి చేస్తాము ప్రజలకు తెలియజేసాము,

ఈ కార్యక్రమం లో పెసా మండల సభ్యులు గెమ్మెలి పెద్దబ్బాయి, వంజంగి పాడు క్లస్టర్ పెసా కార్యదర్శి కొర్ర సోమేశ్వరరావు, పాంగి గణేష్,గ్రామపెద్ద పాంగి సత్తిబాబు, కొర్ర నరసింగరావు లక్ష్మి, కుంబో, మంగమ్మ రాధిక తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలు నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

అరుకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూన్ 30:**అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే వీధి మండలంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా మలేరియా, డెంగీ వంటి విష జ్వరాలు వ్యాప్తి చెందే ప్రమాదం పొంచి ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్ ఒక ప్రకటనలో తెలిపారు. వీదురుగాలులు వేస్తున్నందువలన ఎవరు చెట్ల కింద ఉండవద్దని తెలిపారు. అలాగే వర్షాకాలంలో కాలువలు పొంగి ప్రవహించే ప్రమాదం ఉంటుంది.కావున కాలువలు,గెడ్డలు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే వర్షం పడే సమయంలో విద్యుత్ స్తంభాలను తాకరాదని, అనుకోకుండా స్తంభాలకు విద్యుత్తు ప్రవహించి షాక్ కొట్టే ప్రమాదం ఉందని కావున వాటిని తాకరాదని తెలిపారు.వర్షాకాలంలో నిల్వ నీరు దోమల పెరుగుదలకు దోహదపడుతుందని, దీని వల్ల విష జ్వరాలు వ్యాపించే అవకాశం ఎక్కువగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ప్రతి కుటుంబం తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచాలి, నిర్జలాభారిత ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి, అలాగే దోమతెరలు, దోమలు తరిమే స్ప్రేలు వాడాలని ప్రజలకు సూచించారు.విష జ్వరాల నివారణకు తీసుకోవాల్సిన ముఖ్యమైన జాగ్రత్తలు పరిసరాలను శుభ్రంగా ఉంచాలి.నిల్వ నీటి ప్రాంతాలు తొలగించాలి.తాగునీరు శుద్ధి చేయాలి, కలుషిత నీరు తాగకూడదు.పండ్లు, కూరగాయలు శుభ్రంగా కడిగి తినాలి.ఆరోగ్య సిబ్బంది సూచనలు పాటించాలి.జ్వర లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలి. సమాజంలో ఎవ్వరైనా జ్వరాలతో బాధపడుతుంటే, వారిని ఆశ వర్కర్ల సాయంతో ఆసుపత్రికి తీసుకెళ్లే బాధ్యత ప్రతి పౌరుడి పై ఉందని ఆయన చెప్పారు. ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించితేనే మనల్ని మనం కాపాడుకోగలమని వీర వెంకట్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## పైలా దివాకర్ కి ఘన నివాళులర్పించిన కె.కె రాజు



**విశాఖ ఉత్తరం, పెన్ పవర్, జూన్ 30** :సీనియర్ జర్నలిస్ట్, వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖ జిల్లా కార్యాలయ పి.ఆర్.ఓ.పైలా దివాక ర్ అనారోగ్యంతో నిన్న స్వర్గస్తులయినారు. తాటిచెట్లపాలెం, 80ఫీట్ రోడ్డులో ఆయన పార్థి వదేహాన్ని వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షులు కె.కె రాజు సందర్శించి పార్టీ తరపు న నివాళులర్పించారు. ఈ కార్యక్ర మంలో సమన్వయ కర్తలు మొల్లి అప్పారావు , మాజీ శాసన సభ్యులు తైనాల విజయ కుమార్, పార్టీ కార్యాలయం లో పర్యవేక్షకులు రవి రెడ్డి, రాష్ట్ర పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు బొల్లవరపు జాన్ వెస్లీ, పేర్ల విజయ్ చంద్ర, పార్టీ ముఖ్య నాయుకులు పివిఎస్ఎన్ రాజు (వుడా రవి), అల్లంపల్లి రాజబాబు , ద్రోణంరాజు వాస్త వ కార్పొరేట్లు పి.వి. సురేష్, శశికల, జిల్లా అధికార ప్రతినిధి పళ్ళ దుర్గ , జిల్లా అనుబంధ విభాగ నాయుకులు , మారుతీ ప్రసాద్ , బొండా ఉమామహేశ్వరరావు , రాయపురెడ్డి అనిల్ కుమార్, శ్రీదేవి వర్మ , రాధ , పార్టీ అధ్యక్షులు పైడి రమణ , పలువురు వైసిపి నాయకులు, జర్నలిస్టులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## చింతపల్లి ప్రభుత్వ ఐటిఐ నూతన ప్రిన్సిపాల్ బాధ్యతలు




**చింతపల్లి పెన్ పవర్ జూన్ 30:-** చింతపల్లి ప్రభుత్వ ఐటిఐ నూతన ప్రిన్సిపల్ గా ఏ వెంకటరమణ బాధ్యతలు స్వీకరించినారు

ప్రిన్సిపల్ రమణ మాట్లాడుతూ ఈ ఐటిఐ అభివృద్ధికి తన వంతు సహాయ సహారా అందిస్తామని తెలిపారు మరియు ఐటిఐ నందు రెండో విడత ప్రవేశం కొరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు అందరూ తప్పనిసరిగా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఐటిఐ లో జూలై 17వ తేదీ లోపు సర్టిఫికెట్లు వెరిఫికేషన్ చేయించుకోగలరు

వెరిఫికేషన్ చేయించని అభ్యర్థుల పేర్లు మెరిట్ లిస్టు నందు రాదు కావున కౌన్సిలింగ్ కి అనర్హులు వెరిఫికేషన్ చేయించిన అభ్యర్థులు అందరూ జులై 21వ తేదీన చింతపల్లి ఐటిఐ నందు జరుగు కౌన్సిలింగ్ లో అన్ని ఒరిజినల్ ధృవపత్రాలు తో హాజరు కావాలని తెలిపారు

## సచివాలయ కార్యదర్శులు చిత్తశుద్ధితో విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవలు అందించాలి



- **సచివాలయాల స్థాయిలోనే ప్రజా ఫిర్యాదులు పరిష్కరించాలి.**
- **సచివాలయ కార్యదర్శులు చిత్తశుద్ధితో విధులు నిర్వహించి ప్రజలకు సేవలందించాలి.**
- **వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జీవీఎంసీ కమిషనర్.**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 30** : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే అర్జీలను సకాలంలో సచివాలయ స్థాయిలోనే ప్రజా ఫిర్యాదులను పరిష్కరించాలని, ఆ దిశగా సచివాలయ కార్యదర్శులు చిత్తశుద్ధితో విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవలు అందించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ సోమవారం ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉన్నతాధికారుల కు,జోనల్ కమిషనర్లకు, సచివాలయ కార్యద ర్శులకు ఆదేశించారు.ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కమిషనర్ మాట్లాడుతూ గతవారం జీవీఎంసీ కు పి.జి.ఆర్.ఎస్ ద్వారా వచ్చిన ఫిర్యాదుల వివరాలను అందరు జోనల్ కమిషనర్లను అడిగి తెలుసుకొని ఎన్ని ఫిర్యాదులను పరిష్కరించారని ఆరా తీశారు. సోమవారం పీజిఆర్ఎస్ కార్యక్రమంలో ప్రజల నుండి స్వయంగా స్వీకరించిన ఫిర్యాదులను కమిషనర్ గమనించి, ముఖ్యంగా పట్టణ ప్రణా ళిక విభాగం ,రెవెన్యూ, నీటి సరఫరా, పబ్లిక్ హెల్త్, వీధిలైట్లు విభాగాలకు సంబంధించి అధి కంగా ప్రజల నుండి ఫిర్యాదులు వస్తున్నాయ న్నారు. ఇకపై ప్రతి సోమవారం స్వీకరించిన ఫిర్యాదులను అదే రోజు వాటిపై పరిష్కారమార్గ చర్యలను సచివాలయ కార్యదర్శులు చేపట్టా లని, అది ప్రతి సచివాలయానికి ప్రజల నుండి ఒకటో, రెండో ఫిర్యాదులు వస్తాయని, వాటిని నిర్ణీత సమయంలో పరిష్కరించినట్లయితే పీజిఆర్ఎస్ కు ప్రజలు ఫిర్యాదులు సమర్పించ రని, ఆ దిశగా జోనల్ కమిషనర్లు ప్రత్యేక కార్యా చరణ చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు.

సచివాలయ వార్డు ఎమినిటీస్ కార్యదర్శులు ప్రజలకు అందించే నీటి సరఫరా కలుషితం కాకుండా, నీటి సరఫరా పైప్ లైన్లు కాలువలలో కలవకుండా పరిశీలించేందుకు సర్వే నిర్వహిం చాలని, అలాగే ప్రజలకు సరఫరా జరుగుతున్న నీటి నాణ్యత పరీక్షలు నిత్యం జరపాలని, నాణ్యతతో కూడిన తాగునీరు ఎంత మొత్తంలో ప్రజలకు సరఫరా జరుగుతున్నదో తెలుసుకోవా లన్నారు. నగర సుందరీకరణ దృష్ట్యా సెంటర్ మీడియన్లు, ఓపెన్ స్పేసెస్, పార్కులు అందంగా తీర్చిదిద్దేలా నగర పచ్చదనాన్ని పెంపొందించాల ని, అలాగే వీధిలైట్ల నిర్వహణలో నిత్యం ప్రత్యేక దృష్టి సారించి, లోపాలు లేకుండా సమగ్ర సర్వే చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు. వర్షాకాలం అయినందున నగరంలో దోమల వృద్ధి కాకుం డా, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతిచోట ఫాగింగ్, స్ప్రేయింగ్, ఏ ఎల్ ఓ కార్యక్రమాలు చేపట్టాలని, గార్బేజ్ వల్నర్బుల్ ప్రదేశాలను గుర్తించి ఆ ప్రదేశాలను వ్యర్థాలు లేకుండా ఆకర్ష ణీయంగా తీర్చిదిద్దేలా విధులు నిత్యం వార్డు శానిటేషన్ కార్యదర్శులు చేపట్టాలన్నారు. అధి కంగా టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించి ప్రజా ఫిర్యాదులలో ఎక్కువగా అక్రమ, అనధికా ర కట్టడాలు, ఆక్రమణలు జరుగుచున్నందున వాటిని నియంత్రించేందుకు ముందస్తుగా ప్రతిరో జు వార్డులలో తనిఖీలు నిర్వహించి, అనధికార కట్టడాలకు వెంటనే నోటీసులు జారీ చేసి చర్యలు చేపట్టాలని, అలాగే కొత్తగా నిర్మాణాలు చేపట్టిన భవనాలకు పూర్తిగా గ్రీన్ మ్యాట్ కప్పి నిర్మాణాలు చేపట్టేలా బిల్డింగ్ నిర్మాణాల అను మతులు జారీ చేసినప్పుడే ఆయా నిర్మాణదా రులకు సూచించాలని, భవన నిర్మాణ వ్యర్థాలు రోడ్లపై,బహిరంగ ప్రదేశాల్లో పడవేయకుండా వాటిని వెంటనే తరలించే మార్గం చేపట్టాలని వార్డ్ ప్లానింగ్ కార్యదర్శులను కమిషనర్ ఆదేశిం చారు. అడ్మిన్ కార్యదర్శులు జీవీఎంసీ ఆర్థిక పరిపుష్టి దిశగా వార్డులలో సర్వే నిర్వహించి ఆస్తి పన్నులను విధించే చర్యలు చేపట్టాలని, అలాగే సచివాలయాల్లో అన్ని విభాగాల కార్య దర్శులు ప్రజా సమస్యలను పరిష్కరిస్తు న్న విధివిధానాలను గమనిస్తూ చిత్తశుద్ధితో సచివా లయాల కార్యకలాపాలను నిర్వహించాలని కమిషనర్ ఆదేశించారు. సచివాలయాలను నిత్యం పర్యవేక్షిస్తూ ప్రజా సమస్యలను పరిష్క రించేలా వార్డు కార్యదర్శుల పనితీరును మెరు గుపరిచేలా చర్యలు చేపట్టాలని, నగరం లో పచ్చదనం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి, వాల్ పెయింట్ లను అవసరమైన చోట వేయిం చి అందంగా తీర్చిదిద్దాలని జోనల్ కమిషనర్లను కమిషనర్ ఆదేశించారు.

## బాధితుల సమస్యలను తక్షణమే పరిష్కరిం చాలి

విజయనగరం డీఎస్పీ ఎం.శ్రీనివాసరావు







**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం, జూన్ 30 :**
విజయనగరం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు'ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రెసల్ సిస్టం) కార్య క్రమాన్ని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్
గారి ఆదేశాలతో విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీని వాసరావు జూన్ 30, సోమవారం నాడు నిర్వ హించారు.జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను శ్రద్ధగా విని, సంబంధిత పోలీసు అధికారులతో ఫోనులో మాట్లాడి, ఫిర్యాదుదారుల సమస్యలను సంబం ధిత అధికారులకు వివరించారు. ఫిర్యాదుదా రుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించా లని, ఫిర్యాదుల పరిష్కారానికి చట్ట పరిధిలో చర్యలు చేపట్టి, ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలని అధికారులను డిఎస్పీ ఎం.శ్రీనివాస రావు ఆదేశించారు.పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రసల్ కార్యక్రమంలో భాగంగా విజయనగరం డిఎస్పీ 34 ఫిర్యాదులను స్వీకరించారు.స్వీకరించిన ఫిర్యాదుల్లో భూతగాదాలకు సంబంధించినవి 12, కుటుంబ కలహాలకు సంబంధించినవి 3, మోసాలకు పాల్పడినట్లు 4, ఇతర అంశాలకు సంబంధించినవి 15 ఫిర్యాదులు ఉన్నాయన్నా రు. సంబంధిత అధికారులు ఫిర్యాదు అంశాల ను పరిశీలించి, విచారణ చేయాలని, ఫిర్యాదు అంశాలు వాస్తవమైనట్లయితే చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలని సంబంధిత పోలీసు అధికా రులను డిఎస్పీ ఆదేశించారు. “ప్రజా సమస్యల పరిష్కార వేదిక” ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై తక్షణమే స్పందించి, విచారణ చేపట్టి, 07 దినాల్లో ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్క రించేందుకు చర్యలు తీసుకోవాలని, ఫిర్యా దులపై తీసుకున్న చర్యల వివరాలను నివేదిక రూపంలో జిల్లా పోలీసు కార్యాలయానికి పంపా లని సంబంధిత పోలీసు అధికారులను విజయ నగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీ నివాసరావు, డిసిఆర్బి సిఐ బి.సుధాకర్, ఎస్.రాజేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పాయకరావుపేట బీసీ బాలికల హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన హెూం మంత్రి అనిత





**పాయకరావుపేట, పెన్ పవర్ జూలై 1:-**అనకాపల్లి జిల్లా పాయకరావుపేటలోని బీసీ బాలికల కాలేజ్ హాస్టల్‌ను హెూం మంత్రి వంగలపూడి అనిత ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్న మంత్రి, హాస్టల్ లోని సమస్యలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

సీసీ కెమెరాలు లేకపోవడం పట్ల మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. హాస్టల్ వార్డెన్ కూడా గైర్హాజరు కావడం వల్ల మంత్రి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

విద్యార్థులతో కలిసి భోజనం చేసిన మంత్రి, ఆహార నాణ్యత తక్కువగా ఉండడంతో అధికారులపై సిరియస్ అయ్యారు. మెనులో ఉన్న పదార్థాలను సరైన విధంగా అమలు చేయకపోవడాన్ని గుర్తించారు. ప్రభుత్వ హాస్టల్స్ లో కూడా సన్న బియ్యాన్ని వాడాలని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా మంత్రి అనిత విద్యార్థులను ధైర్యంగా ఉండాలని, సామాజిక మాధ్యమాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తక్షణమే హాస్టల్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. హాస్టల్‌పై సమగ్ర విచారణ జరిపి, రెండు రోజుల్లో నివేదిక ఇవ్వాలని మంత్రి అనిత ఆదేశించారు.

# క్షేత్రస్థాయి వెళ్లి అర్జీదారులతో సావధానంగా మాట్లాడి





- వినతలకు ప్రజలు సంతృప్తి చెందే విధంగా నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు.
- అర్జీల పరిష్కారం పై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి.
- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, జూన్ 30 :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్" లో వచ్చిన అర్జీలపై అధికారు లు ప్రత్యేక దృష్టి పెట్టి సమస్యలను పరిష్కరిం చాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కారిక వేదికలో జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి భవాని శంకర్, చీఫ్ సిటీ ప్లానర్ ప్రభాకర్ తో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి పరిష్కరించాలని సంబంధిత జిల్లా అధికారులకు అందజేశారు.కలెక్టర్ మాట్లాడు తూ ప్రజల నుండి వచ్చే వినతలకు ప్రజలు సంతృప్తి చెందే విధంగా నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. క్షేత్రస్థాయి వెళ్లి అర్జీదారులతో సావధానంగా మాట్లాడి ఎండార్స్మెంట్ ఇచ్చి సమస్యలను పరిష్కరించాలన్నారు. కేవలం క్రింది స్థాయి సిబ్బందిపై వదిలేయకుండా జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ స్వీకరిస్తు న్నందున ప్రజలు సంతృప్తే ధ్యేయంగా అధికా రులు పనిచేయాలన్నారు. ఇకపై ప్రజల సమస్య లు పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు.పి జి ఆర్ ఎస్ లో 402 అర్జీలు.

సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు ప్రజల నుంచి వివిధ సమ స్యలపై మొత్తం 402వినతులు అందాయి. వాటిలో రెవెన్యూ శాఖకు చెందినవి 159 ఉండగా, పోలీసు శాఖకు సంబంధించి 21, జీవీఎంసీ సంబంధించి 84 ఉన్నాయి. అలాగే ఇతర విభాగాలకు సంబంధించి 138వినతులు వచ్చాయని కలెక్టరేట్ అధికారులు తెలిపారు.

విశాఖ స్టీల్ ప్లాంట్ లో పనిచేస్తున్న ఉక్కు నిర్వాసిత కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించి చర్యలు తీసుకోవాలని విశాఖ ఉక్కు నిర్వాహితుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చారు.తాను విఖలాం గురాలని 2022 మార్చ్ వరకు పెన్షన్ వచ్చిందని ఆ తర్వాత నుండి పెన్షన్ రావడం లేదని పెన్షన్ మంజూరు చేయమని సత్యవతి అనే మహిళ కలెక్టర్ వినతి పత్రం అందజేశారు.కార్పొరేట్ పాఠశాలలో జర్నలిస్ట పిల్లలకు 50% ఫీజు రాయితీ కల్పించాలని, కార్పొరేట్ హాస్పిటల్లో జర్నలిస్టులకు వైద్య పరీక్షలు చేయించాలని కోరుతూ పలు జర్నలిస్ట్ సంఘ నాయకులు కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు.వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్నారు.

# చింతపల్లిలో ట్రాఫిక్ సమస్య



**చింతపల్లిపెన్ పవర్ జూన్ 30:-** చింతపల్లి మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై ఆటోలు, జీపులు, ద్విచక్ర వాహనాలను యజమానులు విచ్చలవిడిగా ఇరువైపులా నిలిపేస్తుండటంతో ట్రాఫిక్ సమస్యలు మరింత ఎక్కువగా వాహనాలను అడ్డగోలుగా నిలిపి యజమానులు వేరే చోటకు వెళ్లి గుంపులుగా చర్చలు జరుపుకోవడం వల్ల రోడ్డుపై రద్దీ ఏర్పడుతోంది. దీంతో ఏపీఎస్ఆర్టీసీ బస్సులు మండల కేంద్రానికి వచ్చినప్పుడు బస్సు నిలిపేందుకు డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డుపై ఆటోలను తొలగించాల్సి రావడం, బస్సులు రహదారిమధ్యలోనే ఆగిపోవడం వల్ల సాధారణ వాహనాల రాకపోకలు అంతరాయానికి లోనవుతున్నాయి. ఈ పరిస్థితిని గమనించిన స్థానికులు సమస్యను నియంత్రించేందుకు అధికారులు తక్షణమే జోక్యం చేసుకుని ప్రధాన రహదారికి ప్రత్యామ్నాయంగా ఆటోలకు వేరే స్థలం కేటాయించి ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

# ఆంధ్రప్రదేశ్ వాసికి అత్యున్నత పదవి

- కేరళ డీజీపీ గా రావాడ చంద్రశేఖర్!
- స్వస్థలం వీరవాసరంలో ఆనందోత్సాహాలు




**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్,విశాఖపట్నం, జూన్ 30** :కేరళ రాష్ట్ర పోలీస్ బాస్ గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పశ్చిమగోదావరి జిల్లా వీరవాసరం కు చెందిన రావాడ ఆజాద్ చంద్రశేఖర్ నియమితులయ్యా రు. కేరళ నూతన డీజీపీ గా చంద్రశేఖర్ ను నియమిస్తున్నట్లు ఆ రాష్ట్ర ప్రభుత్వం అధికా రికంగా ప్రకటించిన విషయం తెలియడంతో చంద్రశేఖర్ స్వగ్రామం వీరవాసరంలో ఆయన బంధుమిత్రులు ఆనందోత్సాహలు వ్యక్తం చేస్తున్నారు. 1991 లో ఐ.పీ.ఎస్ కు ఎంపికైన చంద్రశేఖర్ కేరళ క్యాడర్ లో ఉద్యోగబాధ్యతలు స్వీకరించారు. కేరళలో పోలీస్ ఉన్నతాధికారిగా పలు కీలక బాధ్యతల్లో సమర్థవంతంగా వ్యవహ రించి భారత రాష్ట్రపతి నుంచి ఉత్తమ సేవల అవార్డును అందుకున్నారు. అక్కడ నుంచి డిప్యుటేషన్ పై కేంద్ర సర్వీసుల్లోకి వెళ్లారు. సెంట్రల్ ఇంటిలిజెన్స్ బ్యూరో స్పెషల్ డైరక్టర్ హెూదాలో పనిచేస్తున్న చంద్రశేఖర్ ను ఇటీవలే సెంట్రల్ కేబినెట్ సెక్రటెరియేట్ (స్పెషల్ సెక్యూ రిటీ) కార్యదర్శిగా కేంద్రప్రభుత్వం నియమించిం ది. ఇంకా ఆ బాధ్యతల్లో చేరకనే.కేరళ ప్రభుత్వం చంద్రశేఖర్ కు డీజీపీ గా ప్రకటించింది. కేరళ రాష్ట్ర డీజీపీ ధర్వేష్ సాహెబ్ సోమవారం పదవీ విరమణ చేస్తుండటంతో, ఆ రాష్ట్ర ప్రభుత్వం నూతన డీజీపీ గా చంద్రశేఖర్ ను నియమిం చింది. ఒక రాష్ట్రానికి పోలీస్ బాస్ గా మనూరి రావాడ వారు అత్యున్నత పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్న తీపి కబురు తెలీడంతో వీరవాసరం లోని చంద్రశేఖర్ బంధుమిత్రులు ఆనందోత్సాహ లు వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయమై చంద్రశే ఖర్ కు ఆత్మీయుడైన జీ.వీ.వీ.ప్రసాద్ మాట్లాడు తూ, ఇష్టపడి చదువుకుని కష్టపడే తత్వం వు న్నా ప్రతీ ఒక్కరూ మహెూన్నత వ్యక్తిత్వం గల చంద్రశేఖర్ లా ఉన్నతశిఖరాలను అధిరోహించ వచ్చని ఆశాబావాన్ని వ్యక్తంచేశారు.

# ఈదురు గాలులకు నేలకొరిగిన భారీ వృక్షం

- వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం
- రహదారిలో పడిన వృక్షాన్ని తొలగించిన హంసబంధ గ్రామ యువకులు.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూన్ 30.**మండలంలో గల బరడ పంచాయతీ, హంసబంధ గ్రామ సమీపంలో ఆదివారం రాత్రి ఈదురు గాలులతో కూడిన వర్షానికి భారీ వృక్షం రహదారి పై నేలకొరిగాయి. దీంతో అటుగా వెళ్లే వాహనదారులు, ఆ ప్రాంతంలో పనిచేసే ఉద్యోగస్తులు సోమవారం ఉదయం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయం తెలుసుకున్న హంసభంద గ్రామా యువకులు సోమవారం ఉదయం హుటాహుటిన సంఘటన స్థలంలో చేరుకొని రోడ్డుపై అడ్డంగా పడి ఉన్న వృక్షాన్ని తొలగించారు. దీంతో హరహదారిపై రాకపోకలు కొనసాగాయి. భారీ వర్షం లోను తడుచుకుంటూ రహదారిలో పడిన వృక్షాన్ని తొలగించిన హంసబంధ గ్రామ యువతకు ఆ ప్రాంతంలో పనిచేసే ఉద్యోగస్తులు, ప్రాంత వాసులు అభినందించారు.

# తహసిల్దార్ నరసమ్మకు ఘనంగా వీడ్కోలు పలికిన మండల వాసులు



- నరసమ్మ సేవలను కొనియాడిన ప్రముఖులు.
- ముఖ్యఅతిథిగా ఉమ్మడి విశాఖ జిల్లాల చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూన్ 30.**ముంచంగిపుట్టు మండలంలో తహసిల్దార్ గా విధులు నిర్వహిస్తూ పదవి విరమణ పొందిన నరసమ్మకు ప్రజా ప్రతినిధులు, అధికారులు, మండల వాసులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఉద్యోగంలో ఉంటూ అంకితభావంతో ప్రజలకు సేవ చేసిన వారిని ఎన్నటికీ మరిచిపోరని ఉమ్మడి విశాఖ జెడ్పి చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర అన్నారు. మండలంలో తహసిల్దార్ గా విధులు నిర్వహిస్తు ఆర్ వి ఎల్ ఎస్ నరసమ్మ పదవి విరమణ చేసిన సందర్భంగా స్థానిక రెవిన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో సన్మానసభను సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో డా.బీఆర్ అంబేద్కర్ కళ్యాణ మండపం వద్ద ఏర్పాటు చేసిన తహసిల్దార్ పదవి విరమణ కార్యక్రమానికి రెవెన్యూ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, పాత్రికేయులు పాల్గొని నరసమ్మను దుస్సాశాలవలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవికుమార్ అధ్యక్షతన జరిగిన ఈ తహసిల్దార్ వీడ్కోలు కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్పర్సన్ సుభద్ర ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తహసిల్దార్ నర్సమ్మ తన పదవి కాలంలో నిర్వహించిన విధుల పట్ల ప్రశంసించారు. ప్రజలకు సేవ చేసే ఉద్యోగులను ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని, ఉద్యోగులు ప్రజలకు సేవ చేసే భావాన్ని అలవర్చు కోవాలని అధికారులను ఆమె సూచించారు. అనంతరం దారేల సర్పంచ్ పాంగి పాండురంగస్వామి, పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ.. మండలంలో ఆమె చేసిన సేవలను కొనియాడుతూ, ఆమె భవిష్యత్ బాగుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హుకుంపేట, పెదబయలు తహసిల్దార్లు, రెవెన్యూ సిబ్బంది, మండలంలోని సర్పంచ్ లు, ఎంపీటీసీలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు అరబీరు జగబంధు, వి మూర్తి, కొర్ర త్రినాథ్, బలరాం, గడ్డంగీ రామమూర్తి, తిరుపతి, సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు సంవత్సరలో పేట నియోజకవర్గం రూపురేఖలు మారనున్నాయి.



- రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత
- పేటలో బొమ్మల పరిశ్రమ తీసుకొస్తున్నాం
- అన్ని పార్టీలు అభివృద్ధికి సహకరించండి

**పాయకరావుపేట,పెన్ పవర్ జూలై 1 :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తున్నారని రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు ఈ మేరకు పాయకరావుపేట విశ్రాంతిభవనం నందు స్వర్ణాంధ్ర విజన్ 2047 సమావేశం అధికారులతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర హెూం మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అభివృద్ధికి సంక్షేమానికి ఒకే విధంగా ప్రాధాన్యతీస్తుందని రానున్న కాలంలో పాయకరావుపేట నియోజకవర్గం అభివృద్ధి పరంగా మారనున్నాయని ఇచ్చిన హామీలను ఇప్పటికే నెరవేర్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి దక్కుతుందన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అభివృద్ధికి వెనకడుగు వేసేది లేదని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో నెరవేర్చడానికి ముందుంటున్నారని తెలిపారు. తద్వారా అదేవిధంగా రాష్ట్రం ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని అందులో భాగంగా ఎంత మంది పిల్లలు ఉన్నా అంతమందికి అమ్మకు వందనం పథకం అమలు చేశారని ఇప్పటికే రెండు గ్యాస్ సిలిండర్లు ప్రజలకు అందజేశారని త్వరలోనే ఉచిత బస్సు పథకం కూడా అమలవుతుందని నిరుద్యోగభివృద్ధి కూడా ఇవ్వనున్నామని ఇంటింటికి జలజీవన్ పథకం ద్వారా ఇప్పటికే త్రాగునీరు అందిస్తున్నామని ఇక పూర్తిస్థాయిలో అందిస్తామని అన్నారు. అదేవిధంగా సమీక్ష సమావేశంలో నియోజకవర్గంలో ఎక్కువగా మహిళలకు ఉద్యోగాల అవకాశాలు కల్పించే విధంగా బొమ్మల పరిశ్రమను కూడా తీసుకొస్తున్న ఆలోచన ఉందని దీనివలన 25 వేల మంది మహిళలకు ఉద్యోగ అవకాశం దక్కుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ స్థాయి అధికారులు, జనసేన నాయకులు గేడ్డం బుజ్జి, మండల అధ్యక్షులు చెంచలపు పద్దు, పట్టణ అధ్యక్షులు యాళ్ల వరహాల బాబు, పెద్దిరెడ్డి చిట్టిబాబు, పెద్దిరెడ్డి శ్రీను, గొర్ల రాజబాబు, మజూరి నారాయణరావు, మహిళా నాయకురాలు రమాకుమారి, నాయకులు చిక్కాల శ్రీను, బిజెపి నాయకులు వేముల రమణ, నాయకులు మంజులూరు దుర్గాప్రసాద్, బోడపాటి శ్రీను, ఎమిలీ



# కృష్ణమ్మ పరవళ్లు - నిండుకుండలా శ్రీశైలం జలాశయం

**నంద్యాల, ,పెన్ పవర్ జూలై 1** ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో కృష్ణా నదికి పెద్ద ఎత్తున వరద పోటెత్తుతోంది. దీంతో శ్రీశైలం జలాశయానికి వరద నీరు తరలివస్తోంది. 15 రోజులుగా ఏగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదలతో జలాశయం నిండుకుండలా మారింది. సోమవారం శ్రీశైలం ప్రాజెక్టు ఇన్ ఫ్లో 1,56,554 క్యూసెక్కులుగా కొనసాగుతుంది. ఇంతవరకు అవుట్ ఫ్లో లేదు. జలాశయం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం శ్రీశైలం ప్రాజెక్టు జలాశయం 872.50 అడుగులకు చేరుకుంది. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి స్దాయి నీటినిల్వ 215.7080 టీఎంసీలుకాగా ప్రస్తుతం 152.4941 టీఎంసీలుగా ఉంది. ఇక కేవలం 12.50 అడుగులు మాత్రమే జలాశయం నిండటానికి తక్కువగా ఉంది. ఈ నీరు జలాశయంలోకి వస్తే నేడో రేపో గేట్లెత్తే అవకాశం ఉన్నట్టు అధికారి వర్గాలు తెలిపాయి.

**కర్నాటక, మహారాష్ట్రలో భారీ వర్షాలు..**

ఏగువ ప్రాంతాలైన మహారాష్ట్ర, కర్నాటకలో కురుస్తున్న వర్షాలతో తుంగభద్రా నది పొంగి పొర్లుతుంది. ఆల్మట్టి డ్యామ్ నుంచి జూరాల ప్రాజెక్టుకు పెద్ద ఎత్తున వరద వస్తోంది. ఇక.. శ్రీశైలం జలాశయంలోకి 1,56,554 క్యూసెక్కుల వరద నీరు వస్తోంది. కృష్ణా పరివాహక ప్రాజెక్టులైన జూరాల నుంచి 26,072 క్యూసెక్కులు, స్పిల్ వే నుంచి 1,30,482 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. సుంకేసుల హంద్రీనీవా నుంచి నీరు విడుదల కాలేదు. ఇంతవరకు విద్యుత్ ఉత్పత్తికి సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విద్యుత్ ఉత్పత్తికి 621 క్యూసెక్కుల నీటిని.. తెలంగాణకు 6904 క్యూసెక్కుల నీటిని వినియోగించినట్టు అధికారులు తెలిపారు..

# గిరిజన గ్రామాలలో రహదారులకుశంకుస్థాపన

- అంజలి శనివారం సర్పంచ్ రాజబాబు, వైస్ ఎంపీపీ వెంగళరావు.





చింతపల్లిపెన్ పవర్ జూన్ 30 : చింతపల్లి మండలం అంజలి శనివారం పంచాయితీలో గిరిజన గ్రామాలలో రహదారుల కల్పనకు కృషి చేస్తున్నట్లు అంజలి శనివారం సర్పంచ్ పేట్ల రాజబాబు అన్నారు. ఆ పంచాయతీలోని ఈదుల బయలు నుండి ధోని బంధ, ఈదుల బయలు నుండి కోటల గరువు గ్రామాల వరకు మెటల్ రహదారుల నిర్మాణానికి ఆ పంచాయతీ ఎంపీటీసీ, మండల వైస్ ఎంపీపీ సాగిన వెంగళరావుతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీలోని అనేక గ్రామాలలో రహదారి సమస్య ఉందన్నారు. ఈ సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుండి పంచాయతీలోని ఈదుల బయలు గ్రామం నుండి ధోని బంధ గ్రామం వరకు, అదే విధంగా ఈదులు బయలు నుండి కోటల గురువు గ్రామం వరకు మెటల్ రహదారి నిర్మాణానికి నేడు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ఈ రహదారి నిర్మాణం పూర్తయితే కొన్ని గ్రామాల కైనా రహదారి సమస్య పరిష్కారం అయినట్లు అవుతుందని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కిముడు ఉత్తర కుమారి, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి పేట్ల పోతురాజు, కూటమి నాయకులు కిముడు పరమేశ్వర రావు, లకే రామస్వామి, పంచాయతీ వార్డు సభ్యులు వనగల మత్య కొండ, ఎస్ బాబురావు, కిముడు నారాయణరావు, లోచల బాబురావు సహ ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.